**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.06-01-2019.**

# <u>పోలీస్ కానిస్టేబుల్ నియామక వ్రాత పరిక్షకు హాజరైన అభ్యర్ధులు</u>

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ కానిస్టేబుల్ నియామకాలు చేపట్టడం జరిగింది. ఈ నేపథ్యంలో విజయవాడ పోలీస్ కమీషనరేట్‌కు సంబంధించి మొత్తం: 49 కేంద్రాల్లో ప్రిలిమినరీ వ్రాత పరీక్షకు 25,896 మంది అభ్యర్ధులకు ఈ రోజు ది.06.01.2019న ఉదయం 10 గంటల నుండి 1 గంటల వరకు ప్రిలిమనరీ వ్రాత పరీక్షను నిర్వహించడం జరిగింది.

పరీక్షల నేపథ్యంలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు పరీక్ష నిర్వహణలో ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా మరియు సజావుగా పరీక్ష సాగేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. క్రొత్తగా ఈ సంవత్సరం బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్ విధానాన్ని ప్రవేశపెట్టడం వలన పరీక్షలకు హాజరయ్యే అభ్యర్ధులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అభ్యర్ధులు త్వరితగతిన పరిక్షా కేంద్రాలకు చేరుకునేందుకు రైల్వేస్టేషన్, బస్టాండ్, బెంజ్ సర్కిల్ వద్ద హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయడం వలన అభ్యర్ధులకు తమతమ పరిక్షా కేంద్రాలకు త్వరితగతిన చేసుకుని పరిక్షకు హాజరు కావడం జరిగింది. అభ్యర్ధులు పరీక్ష హాల్‌లోకి ప్రవేశించిన అనంతరం బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్ ద్వారా అభ్యర్ధుల నుండి ఫింగర్ ప్రింట్‌లు తీసుకోవడం జరిగింది.

పోలీస్ కానిస్టేబుల్ నియామకానికి విజయవాడ నగరంలో ఏర్పాటు చేసిన <u>**49 కేంద్రాల్లో సుమారు 25,896 మంది**</u> అభ్యర్ధులకు గాను **21,232** మంది అభ్యర్ధులు ప్రిలిమనరీ వ్రాత పరిక్షకు హాజరుకాగా **4,664** మంది హాజరుకాలేదు, మొత్తం మీద **82** శాతం మంది అభ్యర్ధులు పరిక్షను వ్రాయడం జరిగింది.

-- xx --